శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# రైతులతో మమేకం కావాలి



**కోవూరు, నవంబర్ 20ప్రభాతవార్త :** వ్యవసాయ యూనివర్శిటీకి సంబంధించిన విద్యార్థినులు ఫైనల్ ఇయర్ శిక్షణలో భాగంగా గ్రామాల్లో రైతులకు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన కల్పించేలా విద్యార్థులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో బుధవారం ఆయన ప్రగతి యువ కేంద్రంలో తిరుపతి వ్యవసాయ కళాశాలకు సంబంధించిన విద్యార్థులతో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో బోధిస్తున్న పాఠాలకు ప్రస్తుతం గ్రామాల్లో రైతులతో మమేకమవుతున్న అంశాలను గూర్చి వారిని ప్రశ్నించారు. ఈ మూడు నెలల పాటు రైతులకు సాగు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేలా వారిలో చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, , నాబార్డు డీడీఎం బాబు, , ప్రగతి యువకేంద్రం సీఈవో గునుపాటి ప్రసాద్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, తహసీల్దార్ నిర్మలానందబాబా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి సలీమ్, రైతులు ఉన్నారు.

# గృహ లబ్దిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, నవంబర్ 20ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో గృహ లబ్దిదారులు తీవ్రంగా నష్టపోయారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పేదలకు సొంతింటి కల సాకారం పేరుతో భారీస్థాయిలో దోపిడీ జరిగిందన్నారు. హౌసింగ్ పేరుతో కాంట్రాక్టర్లకు దోచి పెట్టారని, అనర్హులను లబ్దిదారులుగా మార్చి కోట్లాది రూపాయల ప్రజాధనం కొల్లగొట్టారన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన గృహాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం తమ పాలనలో ఇళ్లు కట్టిస్తామని చెప్పి ప్రజలకు మోసం చేశారన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలంలో నిర్మించిన ఇళ్లే దర్శనమిస్తున్నాయన్నారు. అవి శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం అర్హత కలిగిన వారికి ఇళ్లు కట్టుకునేందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో దాదాపు వెయ్యి కుటుంబాలకు పైగా పక్కా ఇళ్లు లేక ఇప్పటికీ పూరి గుడిసెలో నివశిస్తున్నారన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని స్వాహా చేసిన నిధులను రికవరీ చేయాలన్నారు.

# గిరిలో మౌళిక వసతులే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగు



**వింజమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:** జిల్లాలో వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గంలో మౌళిక వసతులే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగు వేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అసెంబ్లీలో తన వాణి వినిపించారు. పేదలకు పక్కా ఇళ్ళు కట్టించడం, తాగునీరు, సాగునీరు అందించేందుకు పెద్దపీట వేయాలని కోరారు. నియోజకవర్గంలో ని పేదలకు గత ప్రభుత్వం 7,049 ఇళ్ళకు అనుమతినిస్తే 612 ఇళ్ళు మాత్రమే పూర్తిచేశారన్నారు. వీటిలో కూడా ఆప్షన్-3 ద్వారా 1616ఇళ్ళు నిర్మాణం కొరకు కాంట్రాక్టర్లకు అప్పగించగా కేవలం 26 ఇళ్ళు మాత్రమే నిర్మించారని , చాలామందికి ఇళ్ళులేక అద్దె ఇంట్లో నివసిస్తూ ,మరికొంతమంది పాడుపడిన ఇళ్ళలోనే కాలం వెళ్ళదీస్తున్నా రన్నారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణాల విషయంలో లబ్ధిదారులకు చేయూతనిస్తూ నిర్మాణాలు పూర్తిచేసేలా నిధులు మంజూరు చేయాలన్నారు. 8మండలాల్లోని ఫ్లోరైడ్ సమస్యను అధిగమించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో ఎన్టిఆర్ సుజల స్రవంతి పథకం కింద నిధులు మంజూరు చేస్తే టిడిపి ప్రభుత్వంలో 8మండలాల్లో 8మదర్‌ప్లాంట్లు ఏర్పాటు చేశారని తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని మరుగున పడేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్టిఆర్ సుజల స్రవంతిని కొనసాగిస్తూ ఈప్రాంతంలో నెలకొన్న నీటి సమస్య, ఫ్లోరైడ్ సమస్యను తీర్చాలన్నారు.

# చంద్రబాబుతో చంద్రమోహన్‌రెడ్డి భేటీ



**నెల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు ప్రధాన సమస్యలతో పాటు రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు, పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు, కొత్త పరిశ్రమల ఏర్పాటు తదితర అంశాలను బుధవారం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాడు. ఆ సమస్యలను పరిష్కరిం చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించాడని సోమిరెడ్డి తెలిపారు.

# 71 వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం




**నెల్లూరు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త** ఆర్థిక అసమానతలు లేని వికసిత భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ పేర్కొన్నారు. ఈనెల14 నుండి నిర్వహించుచున్న 71 వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించారు. తొలుత సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశం గురించి జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప వివరించారు. జిల్లాలో సహకార వారోత్సవాలు విజయవంతంగా జరిగాయని, డిజిటలైజేషన్ ప్రక్రియలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి ఐదు స్థానాల్లో నిలిచిందన్నారు. ఇందుకు సంపూర్ణ సహకారాలు అందించినటువంటి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు కృతజ్ఞతలన్నారు. ఈ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వికేంద్రీకరణ ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిస్తున్న సహకార ఉద్యోగులను అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా పాడి పరిశ్రమ, మత్స్య సంబంధ రంగాల్లో బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో పారదర్శకత ఉండదనే అపోహను పారదోలేందుకు ఉద్యోగులు కష్టపడి పని చేయాలన్నారు. జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు సహకార సంఘాలు మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కంప్యూటరైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన జిల్లాలోని వివిధ సహకార సంఘాల సిఇఓ లకు జాయింట్ కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, జిల్లా సహకార ఆడిట్ అధికారి తిరుపతయ్య , డివిజనల్ సహకార అధికారి సుధా భారతి తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్20ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 6000 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో70.71టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరద కాలువకు2600 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.585మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ముగ్గురు పంచాయితీ కార్యదర్శులు విధుల నుండి సస్పెండ్

## సిద్దవరం, రాపూరు గ్రామ పంచాయితీలకు ఇన్‌చార్జి పంచాయితీ కార్యదర్శి ఎస్. చెంచయ్య
## ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామ పంచాయితీ కార్యదర్శులు టి. రాజశేఖర్, బి. మస్తానయ్య
## - సస్పెండ్ చేస్తూ మెమోలు జారీ చేసిన కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త** రాపూరు మండలంలోని జోరేపల్లి గ్రామ పంచాయితీకి రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శిగా, సిద్దవరం రాపూరు గ్రామ పంచాయితీలకు ఇన్‌చార్జి పంచాయితీ కార్యదర్శిగా పనిచేయుచున్న ఎస్. చెంచయ్య, కోడూరుపాడు గ్రామంకి సంబందించిన నాగలక్ష్మి యొక్క మామ మరణ ధృవీకరణ పత్రం కొరకు పంచాయితీ కార్యదర్శిని సంప్రదించగా తనను లైంగిక వేదింపులకు గురిచేయుచున్నారని ఫిర్యాదు మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రాపూరు సమర్పించిన నివేదికను అనుసరించి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పంచాయితీ కార్యదర్శిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ అభియోగములతో కూడిన చార్జి మెమోలను, జారీ చేయడం జరిగింది. అలాగే ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం గ్రామ పంచాయితీలో నిధులు దుర్వినియోగం కాబడిన ఫిర్యాదుల మేరకు డివిజినల్ పంచాయతీ అధికారి, నెల్లూరు విచారణ చేసి సదరు కాలంలో పనిచేసిన పంచాయితీ కార్యదర్శులు అయినటువంటి టి. రాజశేఖర్, బి. మస్తానయ్య పై బాధ్యులని తెలుపుతు సమర్పించిన విచారణ నివేదిక మేరకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబందిత పంచాయితీ కార్యదర్శులను విధుల నుండి సస్పెండ్ చేస్తూ మెమో జారీ చేయడం జరిగింది.

# వైసిపి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మిథున్ రెడ్డి, వైసిపి వారిని అరెస్ట్ చేసి శునకానందం పొందుతున్నారు

## పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేస్తాం



**నెల్లూరు రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త,** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశానికి హాజరైన నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరీగ మురళీధర్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యేలు మానుగంటి మహేందర్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, కిల్లివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ నియో జకవర్గం సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ ముఖ్య నేతలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధిని పక్కనపెట్టి కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి సోషల్ మీడియాలో జరుగుతున్న అవినీతిపై నిలదీస్తే వారిపై చర్యలు తీసుకోవడం ఎంతవరకు పద్ధతి టిడిపి వాళ్లే చెప్పాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి సోషల్ మీడియా అన్ని విధాల అసత్య ప్రచారాలు చేసిందని అప్పుడు మా ప్రభుత్వం ఇలా వ్యవహరించి ఉంటే అసలు టిడిపి ఉండేదా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో నెల్లూరు జిల్లా పదికి పది స్థానాలు వైసీపీ కైవసం చేసుకుంటుందని ఆయన జిల్లాలో అందరి సమిష్టిగా కృషిచేసి వైసీపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలపై టిడిపి నాయకులు కేసులు పెట్టి శునకానందం పొందుతుందని ఎద్దేవా చేశారు. అధికారం శాశ్వతం కాదని త్వరలోనే ఎవరైతే వేధిస్తున్నారో వారందరికీ తిరిగి అలానే జవాబు ఇస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో నెల్లూరు జిల్లాలో బతికి పది స్థానాలు వైసిపి కైవసం చేసుకుని జగన్మోహన్ రెడ్డి సీఎం చేసుకోవడమే వారి ధ్యేయమని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు నాయకులు అక్రమ కేసులకు బెదిరే ప్రసక్తే లేదన్నారు. ఎక్కడ ఈ కార్యకర్తకు కష్టమొచ్చిన వైసీపీ నాయకులు అండగా నిలుస్తామని తెలిపారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడుద్దని భరోసా ఇచ్చారు.

# జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం చేసేలా చర్యలు



**కోవూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :** జిల్లాలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఒకతాటి మీదకు తీసుకువచ్చి వాటిని బలోపేతం చేసేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. బుధవారం కోవూరు మండలంలోని లేగుంటపాడు గ్రామంలో ఉన్న ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా జిల్లాలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ముఖ్యంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పండించిన పంటలకు ఎగుమతులు చేయడానికి అవసరమైన మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీల్లో మొదటగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రాధాన్యత ఇచ్చే లా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సేకరించిన పంటలకు ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న ఎఫ్ఈవోలు సమావేశం ఏర్పాటు చేసుకుని ఒక ఫెడరేషన్‌గా ఏర్పాటైతే అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న ఎఫ్ఈవోలకు తగు శిక్షణ కూడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నాబార్డు డీడీఎం బాబుకు సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన ఈ కేంద్రం ఏర్పాటు చేసి ఉన్న సోలార్ కోల్డ్ రూమ్, సోలార్ డీహైడ్రేషన్ యూనిట్, పలు యంత్ర పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవో సీఈవో ప్రసాద్‌రెడ్డి తమకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సుబ్బారెడ్డి, నాబార్డు డీడీఎం బాబు, తహసీల్దార్ నిర్మలానందబాబా, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, మండల ఉద్యానవన శాఖ అధికారి ప్రసన్న, ఆర్ఐ రాకేష్, రైతులు ఉన్నారు.



# రెవెన్యూ విభాగంతో సమన్వయంతో పనిచేయండి : అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ల ఆదేశాల మేరకు చేపట్టిన రెవెన్యూ విభాగం పునరధ్యయనం విధుల్లో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంగా పనిచేయాలని అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. అందులో భాగంగా బుధవారం నగరవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను అదనపు కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ అడ్మిన్, వార్డు ప్లానింగ్, ఆమెనిటీస్, వి. ఆర్. ఓ కార్యదర్శులు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు విధులకు హాజరుకావాలని సూచించారు. అడ్మిన్ కార్యదర్శులు ఆస్తి పన్నులకు సంబంధించిన భవన నిర్మాణాలు అదనపు కట్టడాలు గుర్తింపచి, అసెస్మెంట్ నెంబర్ల లేకుండా ప్రస్తుతం వరకు నడుస్తున్న భవనాల వివరాలను నమోదు చేయాలని, టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి టాక్స్ పరిధిలోకి తీసుకరావాలని, రెవెన్యూ కార్యదర్శులు ఖాళీ స్థలాలను గుర్తించి వేకంట్ ల్యాండ్ ట్యాక్స్ లను సంబంధిత స్థల యజమానులకు విధించాలని సూచించారు. నిర్దేశించిన కార్యదర్శులు అంతా మధ్యాహ్నం వరకు క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలను సేకరించిన అనంతరం తమ సచివాలయాలలో నగర పాలక సంస్థ నుంచి కేటాయించిన డేటా ఎంట్రీ ఆపరేటర్ల సహకారంతో ఆన్లైన్లో వివరాలను నమోదు చేయాలని తెలియజేశారు. ప్రాపర్టీ ట్యాక్స్ రివిజన్ విధానం మొత్తం ప్రణాళిక బద్దంగా జరిగేలా రెవెన్యూ విభాగం ఆర్. ఓ. లు, ఆర్. ఐ. లు, ఇంజనీరింగ్ విభాగం డీ. ఈలు, ఏ. ఈలు, పట్టణ ప్రణాళిక విభాగం టి. పి. వోలు, ఏ. సీ. పీ., డి. సి. సి. పి లు కృషి చేయాలని అదనపు కమిషనర్ సూచించారు. ప్రతిరోజు సాయంత్రం అన్ని విభాగాలతో ఆరోజు జరిగిన ప్రగతి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి నివేదికలను కమిషనర్ కు తెలియజేయాలని నందన్ వెల్లడించారు. సంబంధిత అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయి నుంచి వివరాలను ఆన్లైన్లో పొందపరిచేంతరకు పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**కోవూరు, నవంబర్ 20 ప్రభాతవార్త** మానవతా విలువలున్న ప్రభుత్వం మాది. తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందచేసిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. మానవతా విలువలున్న ముఖ్యమంత్రి అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు చంద్రబాబు నాయుడు గారిని కొనియాడారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ గారి నివాసంలో అనారోగ్య బాధిత కుటుంబ సభ్యులకు 10 లక్షల విలువ గల ఎల్ ఒ సి ( లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అందచేశారు. కోవూరు మండలం పెద్ద పడుగుపాడు గ్రామానికి చెందిన మైలారు మల్లికార్జున కుమారుడు 13 సంవత్సరాల వయసున్న శ్యామ్ "బ్రోన్‌మ్యారో" అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడు. ఖరీదైన వైద్యం కావడంతో బాధిత కుటుంబం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిని ఆశ్రయించింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన సిఎం చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మైలారు మల్లికార్జున కుమారుడు శ్యామ్ కు చెన్నై అపోలో హాస్పిటల్ లో బ్రోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకునేందుకు కావాల్సిన 10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి చేతులమీదుగా 10 లక్షల విలువ చేసే ఎల్ ఒ సి ( లెటర్ ఆఫ్ క్రెడిట్ ) అందుకున్న మైలారు మల్లికార్జున దంపతులు తమ కుమారుడు శ్యామ్ కు వైద్య సహాయం చేసిన ముఖమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తమది మానవతా విలువలున్నప్రభుత్వమని తక్షణ సహాయం అందచేసిన సిఎం చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియ చేశారు.

# అప్పు చేసిన ప్రతి రూపాయి పేద ప్రజల సంక్షేమం కోసమే..

## దళారీ వ్యవస్థ లేకుండా : నేరుగా పేదలకు అందిన పథకాలు

## ప్రజలకు ఇంత చేశాడా జగన్ అని ప్రతి నోట వినిపిస్తుంది



**నెల్లూరు రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త** వైసిపి హయాంలో ప్రభుత్వం చేసిన అప్పులో ప్రతి రూపాయి పేద ప్రజలకు అందిందని నెల్లూరు నగర ఇంచార్జ్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు లక్ష 32 వేల కోట్ల రూపాయల అప్పు ఎలాంటి సంక్షేమం, పేదలకు అందించకుండానే చేశారన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి హయాంలో కోవిడ్ లాంటి విపత్తులు కూడా లెక్కచేయకుండా ఉద్యోగస్తులు, పేద ప్రజలను ఎవ్వరికీ ఇబ్బంది కలగకుండా మూడు లక్షల 30 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారు. ఇప్పుడు ప్రజలందరూ బాధపడుతున్నారు. జగన్మోహన్ రెడ్డిని అపార్థం చేసుకున్నామని ప్రజలే ఆలోచనలో పడ్డారని ఆయన తెలిపారు. అమ్మ ఒడి, వృద్ధాప్య పెన్షన్, 45 ఏళ్ల మహిళలకు భరోసా, చేయూత పథకం, ఆసరా పథకం, ఇన్ని పథకాలు ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా పేద ప్రజలకు అందించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ఇవన్నీ కాకుండా రెండేళ్ల కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొని ప్రజలకు సుపరిపాలన అందించారని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చారని వాటిలో ఈ ఒక్కటి కూడా అమలయ్యే పరిస్థితి లేదన్నారు. మరోసారి చంద్రబాబు నాయుడుకి అధికారం ఇచ్చి ప్రజలు మోసపోయారని తెలిపారు. నగరంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని జాకబ్ సాహెబ్ కెనాల్ డెవలప్మెంట్ చేయాలని అనేక షాపుల్ని, నివసిస్తున్న పేద ప్రజల్ని ఖాళీ చేయించి డెవలప్ చేస్తుంటే ఇప్పటి మంత్రి నారాయణ బ్యాలెన్స్ ఉన్న వర్కు పూర్తి చేయకుండా అసంబద్ధంగా వదిలేశారన్నారు. అక్కడ వాకింగ్ ట్రాక్స్‌పై బొంకులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. నగర అభివృద్ధి చెక్కి ఆటంకం కలిగిస్తూ ఇలాంటి పనులు చేస్తుంటే వైసిపి ఊరుకోదని హెచ్చరించారు.

## నిమ్మల్లో తెగుళ్లు, వాటి నివారణపై రైతులకు అవగాహన




**సైదాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోతేగుంట, లింగన్నపాలెం గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై ఆమె రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయంపై క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఉద్యాన శాఖాధికారి ఈ.ఆనంద్ నిమ్మలో వివిధ తెగుళ్లు, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. గద్దె తెగులు తట్టుకునే రకాలైన బాలాజీ, పెట్లూరు రకాలని రైతులు ఎంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరిగుంట బుజ్జమ్మ, రైతులు పాల్గొన్నారు.

## ఫ్లోరిన్‌పైన ప్రజలకు అవగాహన



**సీతారామపురం నవంబర్ 20 ప్రభాతవార్త :** ప్రజలు ఫ్లోరిన్‌పైన అవగాన పెంచుకోవాలని మండల ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న తెలిపారు. బుధవారం పబ్బులేటి పల్లి గ్రామంలో ఫ్లోరిన్ సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఫ్లోరిన్ అనేది త్రాగునీటిలో అధిక శాతం ఉండడం వల్ల వస్తుందని తెలిపా రు. ఆహారం తయారు చేసుకునే సమయంలో సిల్వర్ పాత్రలకు బదులు మట్టి పాత్రలో ఆహారం తయారు చేసుకోవాలని తెలిపారు. పాలు, పెరుగు, ఎక్కువగా తీసుకోవాలని ఫ్లోరిన్ అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రజలు ఆకువక్క వాడకూడదని తెలిపారు. అనంతరంపబ్బులేటి పల్లి స్కూల్‌లో విద్యార్థులకు ఫ్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఫ్లోరిన్ అధికారిణి దివ్య, ఎంపిహెచ్ఒ మసీద్, ఎంపిహెచ్ఎ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపాలెం, చినలాటరపి గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**గుడ్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండలంలోని నాయుడుపాలెం, చినలాటరపి రైతు సేవా కేంద్రాల పరిధిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయాధికారి బి.రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల పొలాలను సందర్శించారు. వరి నాట్లు వేసే పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. తెగుళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసా, ఉద్యాన సహాయకులు పి.గీత, జగదీష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## చేజర్లలలో ఘనంగా ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు



**చేజర్ల నవంబర్ 21 ప్రభాతవార్త :** చేజర్ల శాకా గ్రంధాలయంలో గత వారం రోజులుగా జరిగి గ్రంధాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులుగా చేజర్ల మండల మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పువ్వాడి శ్రీను, వార్డు మెంబర్ హజరత్‌బాబులు పాల్గొన్నారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన వారికి రావి పెంచలరెరడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో దేవతి సుబ్బారావు, బొగ్గవరపు సుధాకర్, లైబ్రరియన్ కల్పన పాల్గొన్నారు.

### కిషోర్ బాలికలు చెడుదారులు పట్టవద్దు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి



**బుచ్చి నవంబర్ 20 ప్రభాతవార్త :** బాలికలు చక్కగా చదివి మీ భవిష్యత్తును మీరే బంగారు బాటలు వేసుకొని లక్ష్యం వైపు పయనించాలని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయితీ కిషోర్ బాలిలకు అవగాహన కల్పించడం జరిగింది. కోపం తగ్గించుకోవాలి, చెడు అలవాటులకు దూరం గా ఉండాలని ఆయన సూచించారు. ఒక లక్ష్యంతో చదువుపై ద్యాసపెట్టాలని అన్నా రు. అనంతరం డాక్టర్ సహన మాట్లాడుతు చిన్నతనంలో పెళ్ళి చేసుకోవద్దని అన్నారు. బాగా చదువుకొని ఉన్నతస్దితికి చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల నడవడికలను గమనిస్తుండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమా, మంజులా, మెప్మా సిఒ నర్మదా, ఆర్పీలు, పొదుపు మహిళలు, విద్యార్దులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన ఎంఈఓ గోవర్ధన్



**గుడ్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుడ్లూరు కేజీబీవీలో చదువుతున్న ఆరో తరగతి నుండి 12 వ తరగతి వరకు ఉన్న స్టూడెంట్స్ యొక్క అకడమిక్ స్టాండర్డ్స్ తెలుసుకోవడం కోసం ఉదయం 10గంటల నుండి గుడ్లూరు ఎంఈఓ గోవర్ధన్, సంబంధించిన కాంప్లెక్స్ సీఆర్ఎంటీ జి.వెంగళరావు కలిసి 6,7 తరగతులు ఒక యూనిట్ గాను, 8,9 తరగతులు ఒక యూనిట్ గాను తీసుకోవడం తెలుగు, ఇంగ్లీషన లలో డిక్టేషన్, గణితంలో గుణకారం, భాగహారంల నుండి రెండు లెక్కలు మొత్తం కలిపి 30 మార్కులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే 10,11,12వ తరగతి వారికి పంచతంత్ర ప్రోగ్రాం సిలబస్ నుండి సబ్జెక్టుకు ఒక క్వశ్చన్ చొప్పున 30 మార్కులకు ఎగ్జామ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ అధికారి ఏ.జోష్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించండి



**కోవ్వూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** జలజీవన్ మిషన్ సహకారంతో నెల్లూరు జిల్లాలో ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవలను కొనియాడారు. పంచాయతీ రాజ్ శాఖ గురించి మాట్లాడుకోవాలంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ముందు పవన్ కళ్యాణ్ తరువాత అని చెప్పాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పల్లెటూళ్లకు పూర్వ వైభవం తెచ్చే దిశగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం కాంట్రిబ్యూషన్ జమ చేయనందున గ్రామీణ ప్రాంతాలకుసురక్షిత తాగునీరు అందించే కేంద్ర ప్రభుత్వ పథకం జలజీవన్ మిషన్ పూర్తిగా సద్వినియోగం చేయలేకపోయారన్నారు. పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షణలో అమలయ్యే జలజీవన్ మిషన్ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రంలో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందుతుందని చెప్పారు. పెన్నా నది పరివాహక ప్రాంతం కావడంతో కోవూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు లేవని అనుకోవద్దని, పాతకాలంనాటి వాటర్ పైపులు లీకేజీల కారణంగా కలుషిత జలాలు తాగునీటిలో కలుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. జల జీవన్ పథకం ద్వారా తుప్పు పట్టిన వాటర్ పైపు లైన్స్ రీప్లేస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కోవూరు నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన తాగునీటి పథకాలకు రీటెండర్లు నిర్వహించి సత్వరమే పనులు చేపట్టేలా చొరవ చూపాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని కనిగిరి రిజర్వాయర్ సమీపంలో వవ్వేరు గ్రామం వద్ద ఆరు గ్రామాలకు తాగునీరు అందించడం కోసం రూ.9కోట్లు వ్యయంతో నిర్మించిన పైలెట్ ప్రాజెక్టు వాటర్ స్కీమ్ నిర్మాణంపూర్తయినా ఇంకా వినియోగంలోకి రాకపోవడాన్ని ప్రస్తావించారు. జరుగుతున్న జాప్యానికి కారణాలు తెలియజేయాలని కోరారు.

## ప్యాక్ హౌస్ కావాల్సిన రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి



**సైదాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండలంలో ఉన్న రైతులకు ప్యాక్ హౌస్‌లు కావాలంటే పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని మండల ఉద్యానశాఖ అధికారి ఈ.ఆనంద్ తెలిపారు. మండల పరిధిలోని మర్లపూడి గ్రామంలో ఓ రైతుకు సంబంధించిన నిమ్మ తోటలో ఉద్యాన శాఖ ద్వారా మంజూరైన ప్యాక్ హౌస్ నిర్మాణాలను ఉద్యానశాఖ అధికారి ఆనంద్, వ్యవసాయ శాఖ అధికారి హైమావతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 21 మంది రైతులకు ప్యాక్ హౌస్‌లను మంజూరు చేయడం జరిగిందని, అందులో తొమ్మిది మంది రైతులు నిర్మాణాలను పూర్తి చేశారని తెలిపారు. ఈ ప్యాక్ హౌస్ నిర్మించేందుకు రూ.4లక్షలు ఖర్చు అవుతుందని, అందులో రూ.2లక్షలు ఉద్యానశాఖ ద్వారా 50 శాతం రాయితీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు ప్యాక్ హౌస్ కావాల్సిన వారు వారి వివరాలను రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట రైతులు నందిమండలం రవీంద్రరాజు తదితరులు ఉన్నారు.

## మా ఇల్లు మాకు ఇప్పించండి.. తహశీల్దార్‌కు వినతి



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలోని కావలి మార్గం వైపు ఉన్న సర్వే నెంబరు 1281/2లో 42 మంది మాదిగ కుటుంబాలకు అప్పటి ఇందిరమ్మ కాలనీలు, పట్టాలు మంజూరు చేశారు. ఆ తర్వాత సంచార జాతులు ఆక్రమిం చుకోవడంతో అప్పట్లో పోరాటాలు ఆందోళన చేపట్టి తర్వాత 2014లో ప్రభుత్వం తిరిగి రెవెన్యూ శాఖ పట్టాలను మాదిగ కుటుంబాలకు స్వాధీనం చేశారన్నారు. ఇప్పుడు కొంత మంది అగ్ర వర్ణాలు ఆ స్థలం వైపు కన్ను వేసి నిర్మాణాలను చేపడుతున్నారని తెలిపారు.

## ఎన్‌పీసీఐ లింకు చేసుకోండి

**- ఎంపీడీఓ అప్పాజీ**



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం 17 పంచాయతీలోని 11 సచివాలయాల పరిధిలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరు ఎన్‌పీసీఐ లింకును చేసుకోవాలని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. ఈ ఎన్‌పీసీఐ చేసుకోవడం వల్ల ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను ఎటువంటి అంతరాయం లేకుండా లభిస్తాయన్నారు. మండలంలో ఎక్కువ శాతం వలస వెళ్లి ఉండటంతో ప్రజలు గమణించి ఎన్‌పీసీఐ లింకు చేసుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది ఇంటి సర్వే చేసే క్రమంలో సహకరించాలని కోరారు.

## బోగస్ పట్టాలు ఇచ్చి మోసం చేశారు

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరులో గత వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న కాలనీలో జరిగిన అవినీతిపై మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీలో భారీ అవినీతి జరిగిందని, రాష్ట్రం మొత్తం మీద జగనన్న లేఅవుట్‌లో లబ్దిదారులకు 1 సెంటు మాత్రమే ఇచ్చారు. కానీ మా నియోజకవర్గంలో కనీసం లేఅవుట్ పర్మిషన్ లేకుండా తప్పుడు సర్వే నెంబర్‌తో 30 ఎకరాల స్థలంలో 40 కోట్లు విలువ చేసే స్థలంలో 2 సెంట్లు పట్టాల చొప్పున 711 పట్టాలు లబ్దిదారుల కోసం ప్రణాళికలు తయారు చేశారు. కానీ లబ్దిదారులకు మాత్రమే 500 పట్టాలు పంపిణీ చేశారు. మిగతా 211 పట్టాలను ప్రభుత్వం వద్ద ఉంచి, గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు దళారుల ద్వారా తమ ఇష్టం వచ్చినట్లు అమ్ముకున్నారని ఎమ్మెల్యే అసెంబ్లీ దృష్టికి తెచ్చారు. వరాల సాయి నగర్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలన్నారు. శాసనసభ ద్వారా మంత్రి జగనన్న కాలనీలో అక్రమాలపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.

## గ్రంధాలయంలో బహుమతులు ప్రధానం




**ఉలవపాడు, నవంబర్ 20 ప్రభాతవార్త :** 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంధాలయంలో బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రతిభ కనపరిచిన 90 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రంధాలయ భవన దాత కోటిరెడ్డి, సుచరితారెడ్డి, వారి కుమారులు కోటిరెడ్డి, సుదేశ్‌రెడ్డి, ఎంఈఓ శివనాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చదువు అనేది జీవిత గమనాన్నే మార్చివేయగల మహాశక్తి గల ఆయుధమని అలాంటి చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉపయోగించుకుంటే సమాజంలో మిమ్మల్ని తల ఎత్తుకుని తిరిగేలా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రంధపాలకుడు కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు దుక్కిలో ఎరువులు వాడాలి



**విడవలూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండలం దంపూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 5 సెంట్లు వరి నారుమడిలో 800 గ్రాములు కార్బో ఫ్యూరన్ గుళికలు నారు పీకడం వారం రోజులు ముందు వాడినట్లయితే నారు దశలో వచ్చే కాండం తొలచు, ఆకు ముడత పురుగులను నివారించవచ్చని రైతులకు అవగాహన తెలిపారు. వరినాటే ముందు దుక్కిలో ఎరువులు తప్పనిసరిగా వాడాలి తద్వారా నాటిన వరి సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వివోలు తదితరులు పాల్గొన్నారు.

## పొలంరెడ్డికి సన్మానం భాషా ఫౌండేషన్



**విడవలూరు, నవంబర్ 20, ప్రభావత వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ మేనేజ్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పోలంరెడ్డి దినేష్ రెడ్డిని భాషా ఫౌండేషన్ అధినేత జనార్ధన్ రావు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మానం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనతో విలువైన బాధ్యతల్లో నియమించడం సంతోషకరమైన విషయమని కొనియాడారు. పలు అంశాలపై చర్చించి తెలుసుకున్నారు.

## అపార్‌ను వేగవంతం చేయండి

**- ఉర్దూ డీఐ షేక్ ఖాజా మొహిద్దీన్**



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ ఉదయగిరిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉర్దూ ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటోమెటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్టరీ (అపార్) ను వేగవంతం చేసి జిల్లాను ముందంజలో ఉంచాలని, శాంప్-1,2 మార్కుల ఆన్‌లైన్ నమోదు వంద శాతం పూర్తి చేయాలని కోరారు. ఉర్దూ ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశాలను అజెండా ప్రకారం నిర్వహించాలన్నారు. అజెండాలో ఉన్న విద్యా ప్రవేశ్, ఎఫ్ఎల్ఎన్ తరల్, ఉపాధ్యాయ వనరుల పుస్తక వినియోగం, టీపీడీ గణిత పీర్ లెర్నింగ్ సర్కిల్‌అంశాల గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఇందు వెంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు, ఆర్‌పీలు కరీం భాషా, ఇనాయతుల్లా, శంషాద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం డిపో ఎదుట ఆందోళన



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉదయగిరి ఆర్టీసీ డిపో ఎదుట స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి డిపోలోని సిబ్బంది రెస్టు చిన్నపాటి వర్షానికి ఉరుస్తుందని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ బాధ్యులు యజ్దాని భాషా, కార్యదర్శి ఎస్ రవి, ప్రచారం కార్యదర్శి షేక్ ఖాన్సా పాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతపై అవగాహన



**ఆత్మకూరు, నవంబర్ 20 ప్రభాత వార్త:** కమ్యునిటీ బేస్ ఈవెంట్ లో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రజారోగ్యం కార్యక్రమంలో భాగంగా చేతుల పరిశుభ్రతపై ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత అవగాహన కల్పించారు. ఈసందర భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనానికి ముందు, తర్వాత చేతులను సబ్బుతో పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఆరు విధాలుగా చేతులు పరిశుభ్రం చేసుకోవడం గురించి ఆమె వివరించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను కూడా పరిశుభ్రం ఉంచుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తయారు చేసే వంట పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎం.వేణుకుమారి, హెల్పర్ రమణమ్మ, ఎఎన్ఎం రాజేశ్వరి, ఆశవర్కర్లు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## వైఎంకే కప్-2024 ఓపెన్ మార్షియల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్‌లో ప్రతిభ కనపరిచిన గుడ్ న్యూ పాఠశాల విద్యార్థులు




**ఉలవపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త :** వైఎంకే కప్-2024 ఓపెన్ మార్షియల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్‌ని ఆస్మా వారు విజయవాడలో నిర్వహించారు. ఈ పోటీలలో ఉలవపాడు మండలం కరేడు గ్రామం గుడ్ న్యూ పాఠశాల విద్యార్థులు 11 మంది పాల్గొన్నారు. ఇందులో ప్రథమస్థానం ఆలూరి శ్యామ్ జోనా, ద్వితీయ స్థానాలు ఆరుగురు పి.కీర్తి ఐశ్వర్య, ఎన్.సాత్విక్, ఏ.దీక్షిత్, ఏ.నోయల్, ఎస్‌డీ షబానా, ఎన్.దనరాజ్, తృతీయ స్థానంలో నలుగురు బీవీ కౌశిక్, పి.వేక్షిత, పి.రోహిత్, ఆర్యా జి.విహాన్ సాధించారు. వీరిని శిక్షణ ఇచ్చిన మాస్టర్ సాయి వేణు కరస్పాండెంట్ ఫ్రాన్సిస్, ప్రిన్సిపాల్ నిర్మల్ అభినందించారు.

## ఉలవపాడులో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట



**ఉలవపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త :** హరిరసుతుడు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఉలవపాడులోని శ్రీ నీలకంటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన అయ్యప్ప ఆలయంలో బుధవారం వేదోచ్చారణ మధ్య ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. వేద పండితుల నడుమ ఆలయ ప్రధనార్చకులు మూలం రాజు హేమంత్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో మండప దేవతా పూజలు, ప్రాత రౌపాసన ,దీక్ష హోమం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, గర్తన్యాసం, లోహన్యాసం నిర్వహించారు. ఉదయం 9.39 నిమిషాలకు యంత్ర ప్రతిష్ఠ, బింబ ప్రతిష్ఠ, కుంబాభిషేకం, మహాపూర్ణాహుతి చేశారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణుఘోషతో మార్మోగింది. మధ్యాహ్నం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## ఉలవపాడులో కనకదుర్గమ్మ పడిభజన

**ఉలవపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కనకదుర్గమ్మ మహాపడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి కళ్యాణ్, సురేష్, జైఆంధ్ర, శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఉలవపాడులో కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహించిన అంబలపూడి పూజకు భవాని స్వాములు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. కనకదుర్గ భవానిని స్మరిస్తూ భజన కీర్తినలతో పాటలు పాడి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలధారణ చేసిన స్వాములు, భక్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రరెడ్డిపాలెం, లింగసముద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**లింగసముద్రం, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండలంలోని యర్రరెడ్డిపాలెం, లింగసముద్రం రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోందికార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి టీప లింకన్ మాట్లాడుతూ వరి నారు మడి యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. నారు ప్రధాన పొలంలో నాటే వారం రోజులు ముందు కార్బోఫ్యూరాన్ 3 అంగుళాలు చల్లి నారుమడుల్లో చల్లినట్లయితే నాటిన 20 రోజులు వరకు పురుగు బెడద నుంచి రక్షించుకోవచ్చన్నారు. అధికంగా నత్రజని ఎరువులు వాడరాదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాలకొండయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు మను కిరణ్, రేణుక పాల్గొన్నారు.

## శ్రీవారి పాదాలవద్ద ఘోరఅపచారం



**బిట్రగుంట, నవంబర్ 20 ప్రభాతవార్త :** బోగోలుమండలం విశ్వనాధరావుపేట పంచాయితి కొత్తూరు నుండి తాళ్లూరు గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి శ్రీవారి పాదాలవద్ద బుధవారం ఘోరఅపచారం జరిగింది. శ్రీవారిపాదాలవద్ద తాత్కాలికంగా భక్తులు ఏర్పాటుచేసిన షెడ్డులో ఉంచిన దేవుడు ఫోటోలను గుట్టగా పడవేసి గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధంచేశారు. ఈ విషయ తెలుసుకున్న భక్తులందరూ అక్కడికిచేరి ఇది ఉద్దేశపూర్వకంగా ఎవరైనా చేశారా లేదా ఆకతాయిల పనా అని చర్చించుకుంటున్నారు. దీనిపై బిట్రగుంట పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ బుక్ఆఫ్ రికార్డ్స్ జాతీయపురస్కారాలకు ఎంపికలు

**కావలిరూరల్, నవంబర్20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బుక్ఆఫ్రికార్డ్స్ అసోసియేటెడ్ విత్ తెలుగు సంస్కృతీ సాహితి సేవాట్రస్ట్ స్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యంలో మొదటివార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తేది 19.01.2025న విజయవాడలో జరుగు ఆంధ్రప్రదేశ్ బుక్ఆఫ్రికార్డ్స్ జాతీయపురస్కారాలకు ఎంపికలు జరుగుతున్నట్లు నిర్వాహకులు దేవరకొండ నాగేశ్వరరావు, బట్టు శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ పురస్కారాలకు వివిధరంగాలలో కృషిచేసినవారు జాతీయ నవస్ఫూర్తి మరియు నవకీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణకంకణం, ఐరావతం, కామధేనువు మయూరి, లైఫ్టైమ్ అఛీవ్మెంట్, లెజెండరి పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోగలరని తెలియచేశారు. అర్చకత్వం, జర్నలిజం, సామూహికసేవ, ఆధ్యాత్మికం, రంజువాయిద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రి, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజి, వాస్తు, యోగా, డోలక్ హార్మోనియం, భజనకళ సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ఫిల్మ్, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు మరియు వివిధరంగాల్లో పనిచేస్తున్నవారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియచేశారు. ఈ దరఖాస్తులకు చివరితేది 10.01.2025 మిగిలిన వివరములకు 9985275385, 7382592852 సెల్నెంబర్లను సంప్రదించగలరని తెలియచేశారు.

## గ్రంధాలయాలను సందర్శించి జ్ఞానసంపదను పెంపొందించుకోవాలి



**కావలిరూరల్, నవంబర్20 ప్రభాతవార్త :** పౌరులు గ్రంధాలయాలను సందర్శించి జ్ఞానసంపదను పెంపొందించుకోవాలని కావలి ఎంపిడిఓ సిహెచ్.శ్రీదేవి తెలియచేశారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా కావలి వెంగళరావునగర్లోని ప్రభుత్వశాఖ గ్రంధాలయంనందు బుధవారం ఎంపిడిఓ సిహెచ్ .శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానంచేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడారు. పోటీపరీక్షలకు గ్రంథాలయాలు వినియోగించుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. గ్రంథాలయ అధికారిణి సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవాలు ఘనంగా నిర్వహించారని తెలియచేశారు. గ్రంథాలయ విశిష్టతపై విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించుకోవాలని తెలిపారు.గ్రంథాలయ అభివృద్ధికమిటి సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడారు. కావలిశాఖ గ్రంథాలయ వారోత్సవాలకు వివిధ ప్రముఖులు, అధికారులు సందర్శించి వారోత్సవాలను జయప్రదం చేసినందకు ఎంతో సతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శాఖగ్రంథాలయ ఉద్యోగులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



**జలదంకి, నవంబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జలదంకి లో మాలధారణ గావించిన అయ్యప్ప భక్తులకు బుధవారం అన్నదానం జరిగింది.స్థానిక జానకి రామలింగేశ్వర స్వామి, కొదండరామ స్వామి ఆలయ ప్రాంగ ణంలో వందలాది మంది భక్తులకు ఈ ధానం చేసారు .ఎంఈఓ శ్రీధర్ దాతగా వ్యవహ రించారు . గురుస్వాములు రామచంద్రారెడ్డి, అయ్యప్ప, వాకా మహాదేవరెడ్డి తదితర గురుస్వాముల ఆధ్వర్యంలో జలదంకి అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరణు గోషా ,నమస్కార శ్లోకాలు పటిస్తు స్వా ములందరూ భక్తి పారవస్యంలో మునిగిపోయారు.అన్నదాత సుఖీభవ అంటూ సాంప్రదాయబద్దంగా గురు స్వాములు అన్నదాత ను ఆశ్వీరదించారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంప్ర దించుకుంది.గత మాసంలో మాలధారణ చేసిన జలదంకి అయ్యప్ప భక్తులు ప్రతి రోజు శివాలయం పూజాది కార్యక్రమాలు చేస్తు భక్తి పారవస్యంలో మునిగి కార్తిక మాస విశిష్ట పూజలు చేస్తు ,భక్తి ప్రవర్తలతో ఉన్నారు.

## గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డెరెక్టర్ గా ఆవుల అరుణ



**వరికుంటపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ గా వరికుంటపాడు గ్రామ పంచాయతీ అంద్రవారిపల్లి గ్రామానికి చెందిన ఆవుల అరుణ ఎంపికయ్యారు.ఉదయగిరి నియోజకవర్గ లో తెలుగుదేశం పార్టీ కోసం,ఎమ్మెల్యే గా కాకర్ల సురేష్ గెలుపుకోసం ఎనలేని కృషి ఆవుల అరుణ కు టిడిపి అధిష్టానం గుర్తించి ఆమె కు ఈ పదవిని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పార్టీ కోసం,ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గెలుపుకోసం తన పడిన కష్టాన్ని గుర్తించి తన పై నమ్మకంతో పదవిని వచ్చేలా చేసిన ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ కు,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు రుణపడి ఉంటానన్నారు.తన భాధ్యతలను ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.తనకు పదవి రావడం కోసం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి కి,మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ కు,వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూధన్రావు కు,వరికుంటపాడు మాజీ ఎంపిపి సుంకర వెంకటాద్రి కి,టిడిపి నేత సుంకర అంజనాద్రి లకు మరియు ఇతర మండల నేతలకు ఆవుల అరుణ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్యం మెరుగుకు కృషి



**వరికుంటపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుద్యం నిర్మూలన పనులను పక్కాగా నిర్వహిస్తున్నామని ఈఓఆర్డి నాగూం వలి అన్నారు.బుధవారం మండలంలోని పామూరుపల్లి ,పెద్దిరెడ్డిప ల్లి ,నార్తు కొండాయపాళెం గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి శానిటేషన్ పనులను పరిశీలించారు.అలాగే చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించారు.అనంతరం పెద్దిరెడ్డిపల్లి గ్రామ సచివా లయాన్ని ఈఓఆర్డి నాగూర్వలి తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలి ంచి సిబ్బందికి తగిన సలహాలు,సూచనలు అందజేశారు.సచివాలయ సిబ్బంది తప్పని సరిగా వేళలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురవడం,మంచు ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో పారిశుద్యం మెరుకు కృషి చేయాలని ,బ్లీచింగ్ చల్లించడం పనులను చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమములో పెద్దిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అరవ మహేష్,టిడిపి నేత తెల్లగొర్ల వెంకటయ్య,పంచాయతీ కార్యదర్శి పావులూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికే పోటీ పరిక్షలు



**మర్రిపాడు, నవంబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడు గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి నారాయణరావ్ ఆధ్వర్యంలో బుధవా రం విద్యార్థులకు పుస్తకప్రదర్శన, పోటీ పరిక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ నెల 14న ప్రారంభమైన 57వ జాతీ య గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోటీ పరిక్షలు నిర్వహించామన్నారు. విద్యా ర్థు ల్లోని సృజనాత్మకతను వెలికి తీయడమే పోటీ పరిక్షల లక్ష్యమన్నారు. జడ్పీహెచ్ఎస్, కెజిబివిఎస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పోటీ పరిక్షల్లో పాల్గొన్నారన్నారు. సకాలంలో విద్యార్థులను పంపి సహకరించిన ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కెజిబివి ఉపాధ్యాయు లు పద్మ,సాయికల్పన,ఎస్ఆర్ ఇంగ్లీష్మీడియం పాఠశాల ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణపై బాలికలు దృష్టి సారించాలి



**ఇనమడుగు, (కోవూరు) నవంబం20 ప్రభాతవార్త:** సమాజంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా ప్రతి విద్యార్థిని ఆత్మ రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఐసీ డీఎస్ సూపర్వైజర్ ప్రమీల తెలి పారు. కోవూరు మండలం ఇనమ డుగు గ్రామంలోని జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం పాఠశాల విద్యార్థినులకు ఆత్మరక్షణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లత, ఉషా, కామాక్షి, శ్రీలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**వింజమూరు, నవంబర్20 ప్రభాతవార్త:** వింజమూరులో గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈనెల 14నుండి ప్రారంభమైన 57వ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరిరోజు డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన , సామూహిక స్వీయపఠనం , ప్రముఖులకు సన్మానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య మాట్లాడుతూ వారంరోజులపాటు జరిగిన గ్రంథాలయ వారోత్సవాలకు వివిధ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరై వారోత్సవాలను విజయవంతంచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు జీవన వికాసానికి , సామాజిక పురోగతికి సోపానాలన్నారు. గ్రంథాలయాలు ఆ లక్ష్యాలను మరింతగా విస్తరిస్తూ వివేకవంతమైన తరాన్ని రూపొందించడంలో అవిరామ కృషిని కొనసాగిస్తున్నా యన్నారు. గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రతి పాఠకుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారులు కూడా గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను వివరించాలన్నారు. నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే గ్రంథాలయాల లక్ష్యాలుగా ఉండాలన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని , ప్రతి గ్రామంలో ఉండాల్సిన ఆలయంత్రంలో ప్రధానమైనది గ్రంథాలయమన్నారు. ప్రజలను విజ్ఞానవంతులను చేయడమే గాక అలనాడు స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని కూడా ప్రజల్లో పెంపొందించడానికి ఉద్యమ కార్యకర్తలను తయారుచేయడంలో ముఖ్యభూమిక గ్రంథాలయ ఉద్యమమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆంగ్ల ఉపాధ్యాయులు సుమలత, పిడి అంజయ్య, మాధవి, పిఇటి మాచర్ల, విద్యార్థులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య గ్రంథ పఠన ద్వారానే లభిస్తుంది



**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** విద్యార్థి దశలో విలువలతో కూడిన విద్య గ్రంథాలయ పఠనం ద్వారా లభిస్తుందని కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెహ్రూకు చిన్నపిల్లలంటే మహా ఇష్టమని అందుకు గానూ తన జన్మది నోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవాలని ఆశించారన్నారు. అందుకు గానూ ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేది బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గీతామాధురి మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక పరిజ్ఞానాన్ని పెంచడమే కాకుండా పరీక్షల్లో పోటీతత్వాన్ని పెంపొందిచేందుకు ఈ గ్రంథాలయ పఠనం ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తక పఠనం చేయడం అలవాటు చేసుకుంటే మేదస్సు మరింత పదును పడుతుందన్నీ తెలిపారు. గ్రంథాలయ లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యార్థికి పుస్తక పంప్రతి నంకు మించిన ప్రత్యామ్నాయం లేదన్నారు. అంతే కాకుండా నిరంతర అధ్యయనం, అభ్యాసం విద్యార్థి యొక్క జీవితంలో కోరుకున్న లక్ష్యాల వైపు నడిపిస్తాయన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఉపాధ్యాయులు రజనీ కుమారి, సౌజన్య, సధా కుమారి, రత్నమ్మ, నిర్మలకుమారిలు ఉన్నారు.

## సహకార రంగం అతి పురాతనమైనది



**కోవూరు, నవంబం20 ప్రభాతవార్త :** కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ ప్రాంగణంలో బుధవారం సహకార సంఘాల వారోత్సవాల ముగింపు సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం వెంకటస్వామి మాట్లాడుతూ సహకార సంఘాలకు వందేళ్లకు పైగా చరిత్ర ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో పొదుపు సంఘాల ఆధ్వర్యంలో జనరిక్ మందుల షాపులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభ, పొదుపు మహిళలు ఉన్నారు.

## సాగు ఖర్చులు తగ్గించుకోవాలి



**కోవూరు, నవంబం20 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించకుండా విచక్షణారహితంగా ఎరువులు పురుగు మందులు వాడడం వలన సాగు ఖర్చు ఘననీయంగా పెరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం జమ్మిపాలెం , పాటూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సూచించిన సలహాలు తీసుకుని వారిచ్చిన సిఫార్సు మేరకే ఎరువులును వాడుకోవాలన్నారు. రైతులు ఇష్టానుసారంగా పురుగుమందులు వాడడం వలన మిత్ర పురుగులు కూడా నశించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా జీవన ఎరువులపై రైతులు దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, రైతులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మర్రిపాడు, నవంబర్20 ప్రభాతవార్త:** మర్రిపాడు మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక పిహెచ్సి వైద్యులు డాక్టర్ గోపీనాథ్ పేర్కొన్నారు. మండలంలో ప్రస్తుతం విషజ్వరాలు ఉన్నాయని దోమల వలన వచ్చే విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. దోమకాటు వలన మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు మండలంలో అధికంగా ఉన్నాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని దోమకాటు బారిన పడకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన తాగునీటి వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల డిసెంబర్ వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## వాటర్పైప్ మరమ్మత్తులను చేపట్టి సకాలంలో నీటిసరఫరా చేయాలి

**కావలి, నవంబర్20 ప్రభాతవార్త :** వాటర్పైప్ లీకేజ్ మరమ్మత్తులను వెంటనే చేపట్టి సకాలంలో నీటిసరఫరాను పునరుద్ధరించాలని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్కుమార్ సిబ్బందిని ఆదేశించారు. కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలవద్ద పెద్దపవనిరోడ్డులో మున్సిపల్ వాటర్పైప్లీక్ అయి మరమ్మత్తులకు చోటుచేసుకుంది. బుధవారం మున్సిపల్ కమీషనర్ శ్రావణ్కుమార్ సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. త్వరితగతిన మరమ్మత్తులు పూర్తిచేసి నీటిసరఫరాను వెంటనే పునరుద్ధరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయాల నుండి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**కలువాయి నవంబర్ 20 ప్రభాతవార్త :** గ్రంధాలయాల నుండి విజ్ఞానాన్ని పెంపొ ందించు కోవాలని బి.వి.ఎన్.ఆర్ జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ అలీ, కలువాయి, కుల్లూరు గ్రంధాలయ వలయా ధికారి పి.సుధాకర్లు తెలిపారు. 57 వ జాతీయ గ్రందాలయ వారో త్సవాలలో భాగంగా డిజిటల్ గ్రం ధాలయాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రందాలయం వాటి ఆవశ్యకతపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయం వాటి ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ డ్రాయింగ్ పోటీలను నిర్వహించి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల లైబ్రరియన్ అసిస్టెంట్ జి.కృష్ణజ్యోతి,డ్రాయింగ్ మాస్టర్ ఒ .పెంచల నరసయ్య, రవిశంకర్, సిఆర్ ఎంటికె మహేష్, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మదినానికి కార్మికులకు బట్టలుపంపిణి ఎంతైనా అభినందనీయం

## కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్కుమార్



ఆడంబరాలకు తావులేకుండా జన్మదిన వేడుకలను మున్సిపల్ కార్మికులమధ్య జరుపుకుని వారికి బట్టలుపంపిణి చేయడం ఎంతైనా అభినందనీయమని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్కుమార్ తెలిపారు. బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి, కందుకూరి గ్రూప్ఆఫ్కంపెనీస్ ఛైర్మన్ కందుకూరి వెంకటసత్యనారాయణ జన్మదిన వేడుకలు కావలి నమస్కార్ సమావేశమందిరంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రావణ్కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని కందుకూరిని అభినందించి మాట్లాడారు. రాజకీయనాయకుడిగా, పారిశ్రామికవేత్తగా పలురంగాల్లో సేవచేస్తున్న కందుకూరి వెంకట సత్యనారాయణ జన్మదినవేడుకలు నిరాడంబరంగా జరుపుకోవడం చెప్పుకోదగ్గవిశేషమన్నారు. మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు అందచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బిజెపి రాష్ట్రనేత కందుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులమధ్య తాను జన్మదినవేడుకలు జరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిత్యం సమాజశ్రేయస్సులో భాగస్వాములైన కార్మికులను గౌరవిం చడం తనకెంతో సంతోషమన్నారు. అందువల్లే తన జన్మదినానికి కార్మికులకు బట్టలు అందచేయడం ఆనంద ంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడి చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి సతీమణి పుష్పవతి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి నేతలు పల్లపు చిట్టిబాబు, బెల్లంకొండ మాల్యాద్రి, మట్ట మల్లికార్జునరావు, వ్యాపారనేతలు, ప్రముఖ వస్త్రవ్యాపారనేత అమరా వెంకటసుబ్బారావు, పెంద్యాల వేమారావు, చెన్నా వెంకటరామయ్య, కొండలరావు, వాసవి వనితాక్లబ్ మహిళలు పాల్గొన్నారు.

## ప్రముఖ బిజెపినేత కందుకూరి అందరికి ఒకరోల్మోడల్ జన్మదిన వేడుకల్లో పలువురు నేతలు



**కావలి, నవంబర్20 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి, కందుకూరి గ్రూప్ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్, కందుకూరి వెంకటసత్యనారాయణ అందరికి ఒకరోల్మోడల్అని పలువురు నేతలు కొనియాడారు. కావలి సమీపంలోని జమ్మలపాలెం, కందు కూరి ఫ్యాక్టరి ఆవరణంలో బుధవారం కందుకూరి జన్మదినవేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన, పట్టణంలోని వివిధ రంగాల్లోని ప్రముఖులు, వ్యాపారస్తులు, కందుకూరి ఉద్యోగస్తులు పాల్గొన్నారు. పలురం గాల్లోని నేతలు కందుకూరి సేవలను కొనియాడారు. వ్యాపారరంగంలో, రాజకీయరంగంలో, వైద్యరంగంలో ఆయన చేస్తున్న సేవలు చెప్పుకోదగ్గవన్నారు. కావలి కన్యకాపరమేశ్వరి ఆలయ శాశ్విత గౌరవాధ్యక్షులుగా చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించి ఆదుకుంటున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. నిజాయితి, నిబద్ధత కలిగిన వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి గొప్పదనాన్ని, కావలి నియోజకవర్గానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు చేసిన సేవలను గుర్తుచేశారు. ఆయన అనుభవాలను అందరిముందుంచారు. వేదపండితులు ఆశీర్వచనాలమధ్య దుశ్శాలువాలతో, పూలమాలలతో కందుకూరిని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అధిక యూరియా వాడడం వల్ల అనర్దాలు



**బుచ్చి నవంబర్ 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి,జొన్నవాడ, గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిఒచడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎం. సురేంద్రరెడ్డి మాట్లాడుతు రైతులు మోతాదుకు మించి యూరియాను వాడడం వల్ల వరిలో కలిగే దుష్ప్ర భావాలను గురించి వివరించడం జరిగింది. బిపిటి 5204 వరి రకానికి యూరియా అధికంగా వాడడం వల్ల ఖర్చుపెరిగి ఆదాయం తగ్గుతుందని సూచించారు.మట్టి పరీఓ ఫలితాల ఆధారంగా సిఫారసు చేసిన ఎరువులను సరైన సమయంలో సరైన మోతాదులో వాడుకోవడం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా ఆదాయం పెరుగుతుందని అన్నారు. రైతులు వరి నాటేటప్పుడు నారు కొనలను తుంచి నాటుకోవాలని తద్వారా చీడపీడల ఉదృతి తగ్గి పురుగు మందు ఖర్చులు తగ్గి ఆదయం పెరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఇఒ ఎస్ .ఇందు, విఏఏ ఎన్ రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## ఇన్ఛార్జీ ఎస్టీఓను మర్యాదపూర్వకంగా

## కలిసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఉదయగిరి ఉప ఖజానా కార్యాలయం ఇన్ఛార్జీ ఎస్టీఓ దయాకర్ను ఉదయగిరి మండల యూటీఎఫ్ శాఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులను సత్వర పరిష్కారానికి చొరువ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్రెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, ఫణిరాజు, రామకృష్ణ పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలి



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. బుధవారం ఉదయగిరి స్త్రీ శక్తి భవన్ లో ఉపాధి సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ధేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మినీ గోకులాలు సీసీ రోడ్ల నిర్మాణాలు డిసెంబర్ 1 నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసులు ఉన్నారు.

## పొదుపు సమైఖ్య ఆధ్వర్యంలో కోఆపరేటీవ్ వారోత్సవాలు



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పొదుపు సమాఖ్య ఆధ్వర్యంలో కోఆపరేటీవ్ వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొదుపు సంఘాల బలోపేతం కోసం సకాలంలో రుణాలు చెల్లించే విధంగా పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు మహిళలు, ఎంఎస్ఓబీ గ్రూపు సభ్యులు, సీసీలు శ్రీనివాసులు, అనిల్, రత్నకుమారి పలువురు పాల్గొన్నారు.

## దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ తనిఖీలు



**బిట్రగుంట, నవంబర్20 ప్రభాతవార్త** దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఆరుణ్‌కుమార్‌జైన్ విజయవాడ రైల్వేడివిజన్‌లో తనిఖీల్లో భాగంగా తిరుపతి, నెల్లూరుజిల్లాల్లో బుధవారం పర్యటించారు. తిరుపతి జిల్లాలోని గూడూరులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన నెల్లూరు రైల్వేస్టేషన్‌లో పలు అభివృద్ధిపనులు పరిశీలించిన అనంతరం ప్రత్యేక రైలులో నెల్లూరునుండి టంగుటూరువరకు ఇండోర్ తనిఖిని నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ని నెల్లూరులో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటికి చెందిన 15మంది సభ్యులు ఆయనను కలిసి బిట్రగుంటలో రైల్వేకు సంబంధించిన ఏదైనా యూనిట్‌ని ఏర్పాటుచేసి పూర్వవైభవం తెచ్చేవిధంగా కృషిచేయాలని ఆయనకు విజ్ఞప్తిచేశారు. అలాగే బిట్రగుంటనుండి తిరుపతికి మెమోరైలును పునరుద్ధరించాలని వారు కోరారు. దక్షిణమధ్యరైల్వే జనరల్‌మేనేజర్‌కు బిట్రగుంట లోకోషెడ్ చిత్రపటాన్ని బహుకరించి గతంలో రైల్వేపరంగా ఎంతో ప్రాధాన్యత చెందిన ఈ ప్రాంతాన్ని నేడు నిర్జీవంగా తయారుచేశారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపైన స్పందించిన జి.యం భవిష్యత్తులో బిట్రగుంటకు పూర్వవైభవం తెచ్చేలా ఏదో ఒకయూనిట్‌ను ఏర్పాటుచేయాలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటి కార్యదర్శి యస్‌కె.నూరుద్దీన్, కమిటినేతలు భాగ్యరాజ్, ఆరోగ్యరాజ్, తుమ్మలవెంకయ్య, నూకసాని శ్రీనివాసులు, పి.గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి!

### డాక్టర్ రామ్‌సెంటర్ నేతల పిలుపు!!



**కావలి, నవంబర్20 ప్రభాతవార్త** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల హక్కులను కాపాడాలని డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనంతాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డిలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి సంకలవారితోటలోని మూడు అంగన్‌వాడి కేంద్రాల్లో అంతర్జాతీయ బాలలహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నేటిబాలలే రేపటి జాతిసంపద అనితెలిపారు. బాలల సంక్షేమం, బాలలహక్కులను సంబంధించిన అంతర్జాతీయచట్టంపై అవగాహన కల్పించారు. బాలల మనుగడ, విద్య, రక్షణ, అభివృద్ధి, ఆరోగ్యం, శ్రేయస్సు, వివక్షరహితం, భ్రూణహత్యలనివారణ, బాలకార్మికవ్యవస్థ నిర్మూలన, బాలలఅక్రమరవాణా నిర్మూలన, సురక్షితమైన వాతావరణం, బాలలకు కల్పించాలన్నారు. నేటిబాలలే రేపటిజాతి సంపదైన వారిని కాపాడాలన్నారు. విద్యార్థులకు ఐరన్ టానిక్‌లను, పౌష్ఠికాహారం అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణి, పద్మావతి, బాలలు, గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## మసీదు తరలింపుకు సమయం ఇవ్వండి



**కోవూరు, నవంబర్20 ప్రభాతవార్త:** కోవూరు మండలం పడుగుపాడు రైల్వే స్థలంలో ఉన్న మసీదు తరలింపుకు కొంత సమయం ఇవ్వాలని కోరుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఓఎస్‌డీ పెంచలరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత సహాయకులు సర్ఫరాజ్ , మసీదు కమిటీ సభ్యులు బుధవారం దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల పరిశీలనకు వచ్చిన ఆయనకు మసీదు కమిటీ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేసి పలు విషయాలు మాట్లాడారు. ఇనమడుగు సెంటర్‌లో గల మసీదు రైల్వే స్థలంలో ఉందని, దానిని తొలగించాలని ఇటీవల రైల్వే అధికారులు ఆదేశించారన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని పార్లమెంట్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మసీదు కమిటీ ఇచ్చిన వినతిపత్రంపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించిన తగిన సమయం ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు మసూద్, కమిటీ సభ్యులు అహ్మద్ బాషా, ఎస్‌కే షకీల్, ఫయాజ్, యాసిన్, బాషా, తదితరులు ఉన్నారు.

## అనపల్లిని పరామర్శించిన కాకాణి



కోవూరు, **నవంబర్20 ప్రభాతవార్త:** కోవూరులోని శాంతినగర్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త అనపల్లి అశోక్‌రెడ్డి సతీమణి సులోచనమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డిని పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు నిరంజన్‌బాబురెడ్డి, పడుగుపాడు మాజీ సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, వైసీపీ నాయకులు చిరంజీవి, తాటిపర్తి విజయకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## దినేష్‌రెడ్డిని అభినందించిన నాటకరాణి



కోవూరు, **నవంబర్20ప్రభాతవార్త:** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని బుధవారం ఆయన కార్యాలయంలో కోవూరు నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి నాటకరాణి వెంకట్ శాలువా, బొకేతో సత్కరించారు.

## పెన్నమ్మకు కార్తిక హారితి

## కార్తిక దీపాలతో అలరాడిన పినాకిని నదితీరం





**కలువాయి నవంబర్ 21 ప్రభాతవార్త** కార్తీకమాసం పురస్కరించుకొని కలు వాయి మండలంలోని రాజుపాళెం సమీపంలో ఉండే శ్రీపరమానందస్వామి ఆశ్రమం నందు శ్రీమన్నారయణ త్రిదండ రామానుజ చిన్న జీయర్‌స్వామి పర్యవేక్షణలో పెన్నానదికి కార్తీక హారతి అదే విధంగా పెన్నమ్మకు ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. మహిళలు పెన్నానదిలో కార్తీక దీపాలను వదలి గంగమ్మకు పసుపు, కుంకుమ, పూల ,వస్త్రాలను పెన్నమ్మకు సమర్పించారు. పినాకిని నది తీరం కార్తిక దీపశోభతో అలరాడింది. చీకట్లు చీల్చుకుంటు కార్తిక దీపశోభ శోభాయమానంగా ఉన్నింది. పెన్నాహారతి అనంతరం ఆశ్రమంలో ఉండే శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామి వారితో పాటు ఆలయ ఆశ్రమ నిర్వాహకులు ఈదూరి రామాచార్యులు, ఎన్‌డిసిసిబి మాజీ చైర్మన్ వేమారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి తది తరులున్నారు.

## రెయిన్‌బో స్కూల్ విద్యార్థుల విహారయాత్ర



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థినిలు, విద్యార్థులు శ్రీహరికోట విహార యాత్రకు వెళ్లారు. ఈకార్యక్రమం పాఠశాల డైరక్టర్ టి.చిట్టిబాబు నేతృత్వంలో నిర్వహించారు. 8,9,10 తరగతుల విద్యార్థులు ఈ విహార యాత్రకు వెళడం జరిగిందని ఆయన తెలిపారు. ఈవిహార యాత్ర వల్ల విద్యార్థులకు అవగాహన కలుగుతుందని ఆయన తెలిపారు. షార్‌లో రాకెట్‌కేంద్రాన్ని వీక్షించిన చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.

## పురిటి బిడ్డలను అమ్మినా.. కొనినా జైలు శిక్షే




**కోవూరు, నవంబం20ప్రభాతవార్త** : జిల్లాలో ఎక్కడైనా పురిటి బిడ్డలను అమ్మడం కానీ, కొనడం కానీ జరిగితే అటువంటి వారికి జేజే యాక్ట్ ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని డీసీపీవో బి. సురేష్ తెలిపారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత మాసాన్ని పురస్కరించుకుని దీనిపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా అనాథ పిల్లలను వదిలివేస్తే ఆ సమాచారాన్ని 1098కి కాల్ చేస్తే వారిని శిశుగృహంలో ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ఇటువంటి పిల్లలను చట్టప్రకారం తల్లిదండ్రులకు దత్తత కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామాల్లో దీనిపై అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ఇన్‌చార్జి సీడీపీవో ప్రసన్నలక్ష్మి దీనికి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాధిక, ప్రమీలా, ఉమా, నిర్మల, సుమిత్ర, పద్మావతి, రమణి, నాగభూషణమ్మ, ఉన్నారు.

## కష్టనష్టాలను తెలుసుకున్న వ్యక్తి దినేష్ రెడ్డి



**నెల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త– వైద్యం** విజయవాడ ఏపీఐఐసీ కాలనీలో గల ఏపీ మార్కెట్ బిల్డింగ్‌లోని రెండో అంతస్తులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మైనార్టీ, న్యాయ శాఖల మంత్రి నాశ్యం మహమ్మద్ ఫరూక్‌తో కలిసి బాధ్యత స్వీకరణ మహోత్సవంలో పాల్గొన్న నెల్లూరు పార్ల మెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ దినేష్‌రెడ్డి పడిన కష్టాన్ని, చేసిన త్యాగాన్ని తెలుగుదేశం పార్టీ గుర్తించిందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టనష్టాలను తెలుసుకున్న వ్యక్తి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అని, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వచ్చిన బాధ్యతలను దినేష్‌రెడ్డి విజయవంతంగా నిర్వహిస్తారని నమ్ముతున్నామని పేర్కొన్నారు.

## ఉదయగిరి సబ్ ట్రెజరీ ఇన్‌ఛార్జీ ఎస్‌టీఓగా బాధ్యతలు స్వీకరణ



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త** ఉదయగిరి సబ్ ట్రెజరీ ఇన్‌ఛార్జి ఎస్టీఓగా యడవల్లి దయాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఓబిల్లు విషయంలో లంచం డిమాండ్ చేసి ఏసీబీకి పట్టుబడ్డ ఎస్టీవో స్థానంలో ఈయనను ఇన్‌ఛార్జీగా జిల్లా అధికారులు నియమించారు. ఈయన వింజమూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉద్యోగులు పెన్షనర్లకు సంబంధించిన బిల్లులు ఏవైనా ఉంటే సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## విజిలెన్స్ సిఐ గానరసింహారావు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 19, ప్రభాతవార్త** : విజిలెన్స్ ఇన్స్పెక్టర్‌గా కె. నరసింహ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1996 బ్యాచ్‌కు చెందిన అయన గతంలో వేదాయపాలెం, చిన్నబజార్, వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పని చేసి ఉన్నారు.

## పోలంరెడ్డి దినేష్‌ని సన్మానించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు నవంబర్ 20, ప్రభాతవార్త వైద్యం** ఏపీ ఎన్విరాన్మెంట్‌మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా విజయవాడలోని ఆ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టిన పోలంరెడ్డి దినేష్ రెడ్డిని, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించాడు ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీ పై పెట్టిన ఈ బాధ్యతకు ఉన్ని తెచ్చేల పని చేయాలన్నాడు. ఈ పదవిలో నీదైన సెల్లులో ముందుకు నడిచి అందరూ మనలను పొందాలని సోమిరెడ్డి అన్నాడు




ఉత్తరక్రియలు

మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన
మా ఇంటి దైవం
కీ॥శే॥ దొడ్ల నరసింహారెడ్డి గారు
తేది : 05.11.2024
మంగళవారం స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

స్వర్గీయ దొడ్ల నరసింహారెడ్డి గారు

-: భార్య :-
దొడ్ల హైమావతమ్మ

కుమారుడు - కోడలు :- దొడ్ల కోదండరామిరెడ్డి - విజయలక్ష్మి
మాజీ ఎంపిపి, బుచ్చిరెడ్డిపాలెం
కుమార్తెలు-అల్లుళ్లు, మనవళ్లు, మనవరాళ్లు

పెద్దకర్మ :- తేది : 21.11.2024 గురువారం బుచ్చిరెడ్డిపాలెంలోని
మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.


## అటవీభూముల్లో మైనింగ్ లీజు ఇస్తే ఒప్పుకోం



**సైదాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త** మండల పరిధిలోని తురిమెర్ల గ్రామ సమీపంలో ఉన్న అటవీభూముల్లో మైనింగ్ లీజు ఇస్తే ఒప్పుకోమని ఆ గ్రామానికి చెందిన గిరిజనులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తురిమెర్ల గ్రామ సమీపంలో ఉన్న రిజర్వు ఫారెస్టులో మైనింగ్ లీజుకు అనుమతులు ఇస్తే ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు పడతారని తెలిపారు. ముఖ్యగా మూగజీవులు మేతకు ఈ అటవీ భూములపైనే ఆధారపడి ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## వివాదస్పద భూముల్లో అక్రమ మైనింగ్ అడ్డగింత

**సైదాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త** మండల పరిధిలోని జోగిపల్లి గ్రామ సమీపంలో ఉన్న వివాదస్పద భూముల్లో అక్రమంగా జరుగుతున్న మైనింగ్‌ను సహభాగస్తుడు బుధవారం అడ్డుకున్నాడు. దీంతో ఆ ప్రాంతంలో ఇరు వర్గాలపై ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బద్రినాథ్ మాట్లాడుతూ ఈ భూమి ఉమ్మడి భాగస్వాములో ఉన్న మైనింగ్ ప్రాంతమని, దీనిపై కోర్టులో వివాదం జరుగుతున్న నేపథ్యంలో సహభాగస్తుడు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ చేయడంతో అడ్డుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూడా తెలియపరిచినట్లు తెలిపారు.

## వారం రోజుల్లో కేసు ఛేదన

### - గజదొంగను పట్టుకున్న బాలాజీ నగర్ పోలీసులు

### - రూ. 5.60 లక్షల సొత్తు స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 20, ప్రభాతవార్త:** తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడే ఒక గజదొంగను బాలాజీ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చోరీ జరిగిన వారం రోజుల లోపలే నిందితుడిని పోలీసులు పట్టుకోవడంతో పాటు చోరికి గురైన పూర్తి సొత్తును రికవరీ చేయడం విశేషం. ఈ సంఘటన సంబంధించిన వివరాలను బుధవారం బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డి.ఎస్.పి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. స్థానిక బాలాజీ నగర్ గుర్రాల మడుగు ప్రాంతానికి చెందిన అద్దూరి విజయ్ కుమారి ఈనెల 14న రాత్రి తన ఇంటి పక్కన నిర్మిస్తున్న నూతన ఇంటిలో కుమార్తెలతో కలిసి నిద్రించగా, ఉదయం లేచి చూడగా పక్కన ఉన్న తమ రేకుల ఇంట్లో తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. వెంటనే ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువాలో ఉంచిన 34 సవర్ల బంగారు నగలు, 200 గ్రాముల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో తాళం వేసిన ఇళ్లలో రాత్రి సమయాల్లో దొంగతనాలు చేయడంలో ఆరితేరిన తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా, వసంతపురం గ్రామానికి చెందిన మారి రంజిత్ కుమార్‌ను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి చోరికి గురైన సొత్తును పూర్తిగా రికవరీ చేశారు. ఈ సొత్తు విలువ రూ. 5.60 లక్షలు ఉంటుందని డిఎస్పీ తెలిపారు. ఈ కేసు చేతనలో ప్రతిభ కనపరిచిన సీఐ సాంబశివరావుతో పాటు స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## రమణయ్య చిత్రపటానికి నివాళులర్పించిన జడ్‌పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**దగదర్తి నవంబర్ 20, ప్రభాత వార్త** కావలి నియోజకవర్గం, దగదర్తి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరక్టర్ తాళ్ళూరు రమణయ్య నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పలు విషయాలు చర్చించారు.

## రైతుల అభ్యున్నతికి కృషి పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ వెల్లడి



**ముత్తుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త** అదాని కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లోని రైతుల అభ్యున్నతికి ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేయ డం జరుగుతుందని అదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్ వెల్ల డిం చారు. బుధవారం కృష్ణపట్నం పోర్టులో కృష్ణపట్నం రైతు ఉత్పత్తిదారులు, ఆదా నీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు పరిసర ప్రాంతాల రైతుల అభ్యున్నతికి ఆదాని సంస్థ కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే రైతులతో సొసైటీ ఏర్పాటు చేసి సొసైటీ ద్వారా వారికి రైతులకు అవసరమైన పరికరాలనుతో పాటు స్ప్రేయర్లు, జిప్సంలను ఆయన రైతులకు అందించారు. అలాగే కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు తో పాటు రైతులకు పలు రకాల సూచనలు సలహాలను అందించ చేయడం జరిగిందన్నారు .ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు కృషి సహాయ సంచాలకులు గోపి నాయక్, ఉద్యాన శాఖ అధికారి కార్తిక్, వ్యవసాయ అధికారి భవాని, మైక్రో ఇరిగేషన్ అధికారి సాంధ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు నాసిఫా, విజయ, వెంకటకృష్ణ ప్రభుత్వ సబ్సిడీలు, పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆదానీ ఫౌండేషన్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ రాజేష్ రంజన్ సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. రమేష్ బాబు, అరుణ్, రవీంద్ర శైక్ షాహుల్ హమీద్, వ్యవసాయ చీఫ్ మెంటర్ డా.ఆర్. సెల్వరాజ్ రైతులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త** నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ తుమ్మల లేఅవుట్‌లో 30 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ అభివృద్ధిలో దూసుకుపోతోంది అని తెలిపారు. విలీన గ్రామాల అభివృద్ధికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. రాబోయే రోజుల్లో మంత్రి నారాయణ సహకారంతో విలీన గ్రామాల అభివృద్ధికి ఒక్కో డివిజన్‌కు కోటి రూపాయల నిధులను కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా నెల్లూరు రూరల్‌నీ నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మన్నేపల్లి రఘు, మాజీ ఏ.ఎం.సీ. చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, టిడిపి నాయకులు బత్తల కృష్ణ, పల్నాటి మస్తాన్ నాయుడు, అమ్మినేని ప్రసాద్ నాయుడు, పాల్గొన్నారు.

## ఆఖరణంగా తొలగించిన విఓఏలను తిరిగి విధుల్లో కొనసాగించాలి




**నెల్లూరు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఇరవై వేల మంది విఓఏలు పొదుపు మహిళకు సేవ చేస్తుంటే కావాలని క్షేత్ర స్థాయిలో ఏ పి ఎం లు రాజకీయ నీడలో పనిచేస్తున్నారని 3 సంవత్సరాల జీ ఓ ను సాకుగా చూపి ఆకారంగా వి ఓ ఏ లను తొలగించారని బుధవారం కలక్టరేట్ ముందు ఏపీ వెలుగు వి ఓ ఏ (యానిమెటర్స్) ఉద్యోగ సంఘం అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లాలోని విఒలతో ధర్నా నిర్వహించారు. ఆఖరణంగా విఓఏ లను తొలగించిన వారు హైకోర్టు ను ఆశ్రయించి విధుల్లోకి కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి అని సాక్ష్యాత్తు జిల్లా కలెక్టర్ చెప్పిన డిఆర్‌డిఎ అధికారులు మీన మేషలు లెక్కిస్తున్నారు. జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాలు పట్టించుకోని డిఆర్‌డిఎ అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఏపీ వెలుగు విఓఏ ఉద్యోగ సంఘం అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ అన్నారు. జిల్లాలో విఓఏ లకు మూడు సంవత్సరాల జీఓ ను రద్దు చేయాలి అని, నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలని, అక్రమంగా తొలగించిన విఓఏ లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, హై కోర్ట్ ఉత్తర్వులను అమలు చేయాలని, నిభందనలు విరుద్ధంగా విఓఏ లను తొలగిస్తున్న మండల స్థాయి ఏపిఎంలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ కి ఏపీ వెలుగు వి ఓ ఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తొలగించిన వి ఓఏలు అర్జీ సమర్పించారు. చాలి చాలని జీతాలు తీసుకుంటున్న మాపై రాజకీయం చేయడం సబబు కాదని వారు తెలిపారు.

**– వి ఓ ఏ లకు బెదిరింపు ఫోన్..** కలెక్టరేట్ ఎదుట ధర్నాకి తొలగించిన వి ఓ ఏ లకు మద్దతుగా వచ్చిన కొంతమంది వి ఓ ఏ లకు మండల స్థాయి ఏపీఎం ,ఏ సి లు ఫోన్ చేసి బెదిరించడంతో అక్కడ నుంచి కొంత మంది వి ఓ ఏ లు మొహం చాటేశారు.